


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం 14 డిసెంబర్ 2022

## చైనాను అడుగుపెట్టనివ్వలేదు : అమిత్ షా



**న్యూఢిల్లీ :** అరుణాచల్ ప్రదేశ్‌లోని తవంగ్ సెక్టర్‌లో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ సందర్భంగా భారత దేశ భూభాగాన్ని చైనా ఆక్రమించుకోలేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ( స్పష్టం చేశారు. ఆయన మంగళవారం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, భారత దేశానికి చెందిన కనీసం ఒక అంగుళం భూమి కూడా ఆక్రమణకు గురికాలేదని తెలిపారు. చైనా సైనికులతో జరిగిన ఘర్షణలో భారత సైనికులు అద్భుతమైన ధైర్యసాహసాలను ప్రదర్శించారని చెప్పారు. అతి వివరాలు 2 లో..

## తెలంగాణలో రూ. 450 కోట్ల పెట్టుబడి



**హైదరాబాద్ :** తెలంగాణలో జపనీస్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లోని చందనవెల్లిలో డైఫుకు ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. రూ. 450 కోట్లతో యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. సుమారు 800 మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పించనుంది. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఆటోమేటెడ్ స్టోరేజ్ సిస్టమ్స్, కన్వేయర్లు సహా ఆటోమేటిక్ స్టార్టర్స్ వంటి పరికరాలను ఈ సంస్థ తయారు చేస్తోంది. 2 లక్షల వివరాలు 2 లో..

## ఐఎఫ్ఎస్ బద్దుల సింధు యాదవ్ ని అభినందించిన మంత్రి తలసాని



హైదరాబాద్, వార్త మిర్రర్:

ఇటీవలే ఉత్తర్ ప్రదేశ్ డెహ్రాడూన్ లో ఐఎఫ్ఎస్ శిక్షణ పూర్తి చేసుకున్న గడ్డిఅన్నారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ బద్దుల వెంకటేష్ యాదవ్ కుమార్తె బద్దుల సింధు యాదవ్ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీల శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింధు యాదవ్ ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువాతో సన్మానించి అభినందిచారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ లు వెంకటేష్ యాదవ్ , తులసి దాస్, పవన్ శశి పాల్గొన్నారు

## యువత సమస్యలు తీర్చేందుకే..
# జనసేన యువశక్తి సభలు



కొత్త కార్యాచరణకు రూపకల్పన చేసింది జనసేన పార్టీ. దాంతో వచ్చే ఏడాది పలు జిల్లాల్లో యువశక్తి సభలు నిర్వహించనున్నారు.. కౌలు రైతు భరోసా, జనవాణి కార్యక్రమాలు విజయవంతం కావడంతో ఊపుమీదున్న జనసేన తాజాగా 'యువ శక్తి' పేరిట ఏపీలో బహిరంగ సభలు నిర్వహించేందుకు సిద్ధమైంది. మొదటి సభ జనవరి 12న శ్రీకాకుళంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సభకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు. ఉదయం 11 గంటలకు వివరాలు 2 లో..

# ఈ నెల 23వ తేదీన కొచ్చిలో వేలం..
## తుది జాబితాలో 405 ఆటగాళ్లు

రెండు సీజన్‌ల తర్వాత ఐపీఎల్ 2023 మళ్లి స్వదేశంలో జరగనుంది. దాంతో ఐపిఎల్ పాలక మండలి వేలానికి సంబంధించిన పనులను పూర్తి చేసే పనిలో పడింది. డిసెంబర్ 23వ తేదీన కొచ్చిలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు వేలం పాట మొదలు కానుంది. దాంతో వేలంలో ఉన్న ఆటగాళ్ల తుది జాబితాను ఐపీఎల్ పాలక మండలి మంగళవారం విడుదల చేసింది. 405 మంది ప్లేయర్లు వేలంలో నిలిచారు. వీళ్లలో 273 మంది భారతీయులు, 132 విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఐపిఎల్ 2023 కోసం 991 మంది ఆటగాళ్లు పేర్లు వివరాలు 2 లో..



## పీఏసీ సభ్యుడిగా విజయసాయి రెడ్డి..
### వరుసగా 2వ సారి ఎన్నిక



2

## షర్మిల పాదయాత్రకు
# హైకోర్టు గ్రీన్ సిగ్నల్..



2

## రెండేళ్లలో పీఎం కేర్స్‌కు
# 13,000 కోట్లు విరాళాలు..

పీఎం-కేర్స్ ఫండ్ ఈ ఏడాది మార్చి నాటికి రూ.13 వేల కోట్లకు పైగా నిధులు పొందింది. మార్చి 31వ తేదీన దాదాపు రూ.5400 కోట్ల బ్యాలెన్స్ కలిగివుంది. మిగతా మొత్తం కొవిడ్‌పై పోరాటంలో వివిధ చర్యల కోసం ఖర్చు చేయబడ్డాయి. 2021-22కి సంబంధించి పీఎం-కేర్స్

వివరాలు 2 లో..




# సరిహద్దు పరిస్థితిపై స్పందించిన చైనా
## డ్రాగన్ కీలక వ్యాఖ్యలు

వివరాలు 2 లో..

## 2024 లో బీజేపీని
# గద్దె దించడమే తన లక్ష్యం
## సీఎం నితీష్ కుమార్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఉమ్మడిగా పోరాడి బీజేపీని గద్దె దించాలని బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సూచించారు. 2024 లో బీజేపీని గద్దె దించడమే తన లక్ష్యమన్నారు. ఇదే సమయంలో బిహార్ సీఎం పదవికి పోటీలో ఉండనని కూడా స్పష్టం చేశారు. తదుపరి అసెంబ్లీ ఎన్నికలను తేజస్వీ యాదవ్ నేతృత్వంలో ఎదుర్కొంటామని చెప్పారు. సోమవారం పాట్నాలో జరిగిన మహాకూటమి

వివరాలు 2 లో..

# రెండేళ్లలో పీఎం కేర్స్‌కు 13,000 కోట్లు విరాళాలు

**· 60 శాతం నిధులు కొవిడ్‌పై పోరాటానికి ఖర్చు**

పీఎం-కేర్స్ ఫండ్ ఈ ఏడాది మార్చి నాటికి రూ.13 వేల కోట్లకు పైగా నిధులు పొందింది. మార్చి 31వ తేదీన దాదాపు రూ.5400 కోట్ల బ్యాలెన్స్ కలిగివుంది. మిగతా మొత్తం కొవిడ్‌పై పోరాటంలో వివిధ చర్యల కోసం ఖర్చు చేయబడ్డాయి. 2021-22కి సంబంధించి పీఎం-కేర్స్ ఫండ్ ఆడిట్ ప్రకటన ప్రకారం, మార్చి 2020లో ఫండ్ ప్రారంభించినప్పటి నుంచి రెండేళ్లలో రూ.13,000 కోట్లకు పైగా వసూలు చేయబడింది. ఈ మొత్తంలో 60శాతం అంటే దాదాపు రూ. 7700 కోట్లు మెడికల్ ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ ఆస్పత్రులకు వెంటిలేటర్లు, తాత్కాలిక ఆస్పత్రుల ఏర్పాటు వంటి వివిధ అంశాలపై ఖర్చు చేయడం జరిగింది. దేశంలో మహమ్మారి విజృంభించిన మునుపటి ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2021-22లో అందుకున్న విరాళాలు గణనీయంగా తగ్గాయి. 2020-21లో దేశీయంగా రూ.7,183 కోట్లు, విదేశాల నుంచి రూ.495 కోట్లు నిధులు రాగా, గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో రూ.1897 కోట్లు, విదేశాల నుంచి రూ41 కోట్లు మాత్రమే




పీఎం-కేర్స్‌కు వచ్చాయి. ఈ ఫండ్‌కి ప్రారంభ కార్పస్ కింద ప్రధాని మోడీ తన వ్యక్తిగత సంపాదన నుంచి రూ.2.25 లక్షలు విరాళం ఇచ్చారు. పీఎం-కేర్స్ ఫండ్ కార్పస్‌లో ఉన్న మొత్తం నుంచి గత ఆర్థిక సంవత్సరంలో వడ్డీ ఆదాయంగా రూ.160 కోట్లు ఆర్జించినట్లు తెలుస్తోంది. 2020-21లో కూడా ఫండ్‌లోని కార్పస్‌పై పీఎం-కేర్స్ ఫండ్ అంతకు ముందు రూ.235 కోట్లను వడ్డీ రూపేనా పొందింది. దీని ప్రకారం గత మార్చి వరకు పీఎం-కేర్స్ ఫండ్‌లోకి వచ్చిన రూ.13,054 కోట్లలో వడ్డీ ఆదాయం రూ.395కోట్లుగా ఉన్నది.

**వ్యయాలు..**

ప్రభుత్వ ఆస్పత్రులకు 50 వేల వెంటిలేటర్లకు రూ.835 కోట్లు. మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.1703 కోట్లు ఖర్చు చేశారు. 99,986 ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల సేకరణకు దాదాపు రూ.500 కోట్లు, నాన్ రీబ్రీదర్ మాస్క్‌లు, 10 లక్షల అదనపు మాస్క్‌లతో కూడిన 1.5 లక్షల ఎస్‌పీఓ2 ఆధారిత ఆక్సిజన్ నియంత్రణ వ్యవస్థల సేకరణకు రూ.322 కోట్లు ఖర్చు చేసినట్లు ఆడిట్ ప్రకటన తెలిపింది.

పీఎం-కేర్స్ ఫండ్ నుండి కనీసం రూ.83 కోట్లు జమ్ము, శ్రీనగర్‌లలో రెండు 500 పడకల తాత్కాలిక కోవిడ్ ఆస్పత్రుల స్థాపనకు ఖర్చు చేయగా, యూపీలోని లక్నోలో 500 పడకల తాత్కాలిక ఆస్పత్రికి రూ.13 కోట్లు వెచ్చించారు. పెట్రోలియం మంత్రిత్వశాఖ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ద్రవ ఆక్సిజన్ పరికరాల కొనుగోలు కోసం దాదాపు రూ.190 కోట్లు ఖర్చు చేసింది. 2021-22లో ఢిల్లి%౨%లోని 500 ఐసియు పడకల సర్దార్ వల్లభాయ్ పటేల్ కొవిడ్ ఆస్పత్రిని తిరిగి సక్రియం చేయడానికి రూ.68 కోట్లు ఖర్చు చేశారు.

## చైనాను అడుగుపెట్టనివ్వలేదు : అమిత్ షా



**న్యూఢిల్లీ :** అరుణాచల్ ప్రదేశ్‌లోని తవంగ్ సెక్టర్‌లో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ సందర్భంగా భారత దేశ భూభాగాన్ని చైనా ఆక్రమించుకోలేదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా (%ూఎత్ రాష్ట్రుప్త%) స్పష్టం చేశారు. ఆయన మంగళవారం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, భారత దేశానికి చెందిన కనీసం ఒక అంగుళం భూమి కూడా ఆక్రమణకు గురికాలేదని తెలిపారు. చైనా సైనికులతో జరిగిన ఘర్షణలో భారత సైనికులు అద్భుతమైన ధైర్యసాహసాలను ప్రదర్శించారని చెప్పారు. అతి తక్కువ సమయంలోనే చైనా దళాలకు దీటుగా జవాబు చెప్పారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (%ఛీఞతీవఅఎతీఞ వీశీఎఱ%) ప్రభుత్వంలో భారత దేశ భూభాగాన్ని కనీసం ఒక అంగుళం మేరకు అయినా ఎవరూ కబ్జా చేయలేరని తెలిపారు."నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు మన భూమిలోని ఓ అంగుళం మేరకు అయినా ఎవరూ కబ్జా చేయలేరు" అని అమిత్ షా అన్నారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్ కు 2005, 2006, 2007 సంవత్సరాల్లో చైనీస్ ఎంబసీ ద్వారా పెద్ద మొత్తంలో నిధులు అందాయని అమిత్ షా తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగే ప్రశ్నల జాబితాను చూశానని, దానిలోని ఐదో ప్రశ్నను చూసేసరికి కాంగ్రెస్ ఆత్రుత దేనికో అర్థమైపోయిందని అన్నారు. ఆర్జీఎఫ్‌కు విదేశీ విరాళాల నియంత్రణ చట్టం ప్రకారం ఇచ్చిన అనుమతులను రద్దు చేయడం గురించి ఐదో ప్రశ్న ఉందన్నారు. కాంగ్రెస్ సభ్యులు తనకు అవకాశం ఇచ్చి ఉంటే, తాను ఆర్జీఎఫ్‌కు వచ్చిన నిధుల గురించి వివరించి ఉండేవాడినని తెలిపారు. 2005-2007 మధ్య కాలంలో ఈ ఫౌండేషన్‌కు చైనీస్ ఎంబసీ నుంచి రూ.1.35 కోట్లు వచ్చాయని చెప్పి ఉండేవాడినన్నారు. ఎఫ్‌సీఆర్ఏ ప్రకారం ఈ విధంగా నిధులను స్వీకరించడం సరికాదని చెప్పారు. నిబంధనల ప్రకారమే ఆర్జీఎఫ్‌కు అనుమతిని రద్దు చేసినట్లు తెలిపారు.సాంఘిక సంక్షేమం కోసం కృషి చేస్తామని ఆర్‌జీఎఫ్‌ను రిజిస్టర్ చేయించారని, అందుకు విరుద్ధంగా భారత్-చైనా సంబంధాలపై పరిశోధన కోసం నిధులను వినియోగించారని తెలిపారు. చైనా అంటే మాజీ ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూకు చాలా ప్రేమ అని, అందుకే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత దేశానికి శాశ్వత సభ్యత్వాన్ని ఆయన వదులుకున్నారని ఆరోపించారు. వివాదాస్పద ఇస్లామిక్ బోధకుడు జకీర్ నాయక్ నుంచి రూ.50 లక్షలను ఆర్జీఎఫ్ 2011 జూలై 7న స్వీకరించిందన్నారు.

### యువత సమస్యలు తీర్చేందుకే..

## జనసేన యువశక్తి సభలు



కొత్త కార్యాచరణకు రూపకల్పన చేసింది జనసేన పార్టీ. దాంతో వచ్చే ఏడాది పలు జిల్లాల్లో యువశక్తి సభలు నిర్వహించనున్నారు.. కౌలు రైతు భరోసా, జనవాణి కార్యక్రమాలు విజయవంతం కావడంతో ఊపుమీదున్న జనసేన తాజాగా 'యువ శక్తి' పేరిట ఏపీలో బహిరంగ సభలు నిర్వహించేందుకు సిద్ధమైంది. మొదటి సభ జనవరి 12న శ్రీకాకుళంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సభకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు. ఉదయం 11 గంటలకు ఈ సభ ప్రారంభమవుతుందని జనసేన వెల్లడించింది. ఈ మేరకు ఓ పోస్టర్ విడుదల చేసింది. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తడం కోసమే 'యువ శక్తి' సభలు నిర్వహిస్తున్నట్టు జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ సభల ద్వారా రాష్ట్రంలోని యువతకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. పలు జిల్లాల్లో 'యువ శక్తి' సభలు జరుపుతామన్నారు.

## ఈ నెల 23వ తేదీన కొచ్చిలో వేలం.. తుది జాబితాలో 405 ఆటగాళ్లు




రెండు సీజన్‌ల తర్వాత ఐపీఎల్ 2023 మళ్లి స్వదేశంలో జరగనుంది. దాంతో ఐపిఎల్ పాలక మండలి వేలానికి సంబంధించిన పనులను పూర్తి చేసే పనిలో పడింది. డిసెంబర్ 23వ తేదీన కొచ్చిలో మధ్యాహ్నం రెండున్నర గంటలకు వేలం పాట మొదలు కానుంది. దాంతో వేలంలో ఉన్న ఆటగాళ్ల తుది జాబితాను ఐపీఎల్ పాలక మండలి మంగళవారం విడుదల చేసింది. 405 మంది ప్లేయర్లు వేలంలో నిలిచారు. వీళ్లలో 273 మంది భారతీయులు, 132 విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఐపిఎల్ 2023 కోసం 991 మంది ఆటగాళ్లు పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే వీళ్లలో 391 మందిని 10 జట్లు షార్ట్ లిస్ట్ చేశాయి. ఆ తర్వాత 36 మందిని వేలం జాబితాలో చేర్చాలని ఫ్రాంచైజీలు కోరాయి.

దాంతో 405 మంది ఆటగాళ్లతో తుది జాబితాను రూపొందించింది. ఫైనల్ లిస్ట్‌లోని ప్లేయర్స్‌లో 119 మందికి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉంది. 282 మంది ఫస్ట్ క్లాస్ క్రికెట్ మాత్రమే ఆడారు. ప్రస్తుత వేలంలో 89 స్లాట్స్ మాత్రమే ఖాళీగా ఉన్నాయి. ఇందులో 30 స్లాట్స్‌ను విదేశీ ఆటగాళ్లకు కేటాయించారు. ఈ సీజన్ ఐపిఎల్ స్పాన్సర్ షిప్ హక్కులను టాటా కంపెనీ సొంతం చేసుకుంది. ఈ సారి వేలంలో ఫ్రాంచైజీలు రూ 206.5 కోట్లు ఖర్చు చేయనున్నాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు దగ్గర అత్యధికంగా రూ 42.25 కోట్లు ఉన్నాయి. కోల్ కతా నైట్ రైడర్స్ రూ 7.05 కోట్లతో చివరిస్థానంలో ఉంది. 19 మంది విదేశీ ఆటగాళ్లకు రూ 2 కోట్ల కనీస ధరగా నిర్ణయించారు. బెక్ స్టోక్స్ , సామ్ కరన్, కేన్ విలియమ్సన్, క్రిస్ జోర్డాన్ వంటి ప్లేయర్స్ ఈ జాబితాలో ఉన్నారు. పోయిన సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది.

## పీఏసీ సభ్యుడిగా విజయసాయి రెడ్డి.. వరుసగా 2వ సారి ఎన్నిక



**న్యూఢిల్లీ,** పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి మరోసారి ఎన్నికయ్యారు. వరుసగా రెండవ సారి పీఏసీ సభ్యుడిగా ఎన్నికైన అనంతరం ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి %--% రాజ్యసభ లీడర్ పీయూష్ గోయల్‌కు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.కేంద్ర ప్రభుత్వ ఆదాయ వ్యయ ఖాతాలను పరిశీలించే కీలకమైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో తాను పూర్తి నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేస్తానని వెల్లడించారు. పీఏసీ ఎన్నికల వివరాలను పార్లమెంటరీ బులెటిన్లో పేర్కొన్నారు.

### షర్మిల పాదయాత్రకు

## హైకోర్టు గ్రీన్ సిగ్నల్..



వైఎస్ఆర్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తన పాదయాత్రపై తెలంగాణ హైకోర్టుకు వెళ్లారు. పాదయాత్రకు వరంగల్ పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని పిటిషన్ దాఖలు చేశారు. దీంతో వైఎస్ షర్మిల పాదయాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వరంగల్ పోలీసులు పాదయాత్రకు అనుమతించడం లేదని షర్మిల హైకోర్టులో లంచ్ మోచన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన హైకోర్టు షర్మిల పాదయాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే గతంలో ఇచ్చిన షరతులు వర్తిస్తాయని హైకోర్టు పేర్కొంది.

## సరిహద్దు పరిస్థితిపై స్పందించిన చైనా : డ్రాగన్ కీలక వ్యాఖ్యలు



సరిహద్దు పరిస్థితిపై స్పందించిన చైనా : డ్రాగన్ కీలక వ్యాఖ్యలు

బీజింగ్ : అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్ వద్ద డిసెంబర్ 9న భారత్, చైనా సేనల మధ్య ఘర్షణ జరిగిందనే వార్తల నేపథ్యంలో ఈ వ్యవహారంపై చైనా తొలిసారిగా స్పందించింది. తమకు అవగతమైనంతవరకూ చైనా-భారత్ సరిహద్దులో పరిస్థితి మొత్తంమీద నిలకడగా ఉందని విదేశీ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ పేర్కొన్నారు.దౌత్య, సైనిక మార్గాల్లో సరిహద్దు అంశంపై ఇరు పక్షాలు నిరంతరాయంగా సంప్రదింపులు కొనసాగిస్తున్నాయని స్పష్టం చేశారు. డిసెంబర్ 9న అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్ వద్ద భారత్-చైనా సేనలు తలపడ్డాయని, ఘర్షణలో ఇరు వైపులా సైనికులకు స్వల్ప గాయాలయ్యాయని భారత్ సైన్యం ఓ ప్రకటనలో పేర్కొంది.తూర్పు లడఖ్‌లో 30 నెలలుగా ఇరు దేశాల మధ్య సరిహద్దు ప్రతిష్టంభన నేపథ్యంలో గత శుక్రవారం 200 మందికి పైగా చైనా సైనికులు కర్రలతో భారత సైనికులపై దాడి చేయడంతో ఇరు సేనల మధ్య ఘర్షణ జరిగిందని సైనిక వర్గాలు పేర్కొన్నాయి.

## తెలంగాణలో రూ. 450 కోట్ల పెట్టుబడి




**హైదరాబాద్ :** తెలంగాణలో జపనీస్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లోని చందనవెల్లిలో డైఫుకు ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. రూ. 450 కోట్లతో యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. సుమారు 800 మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పించనుంది. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఆటోమేటెడ్ స్టోరేజ్ సిస్టమ్స్, కన్వేయర్లు సహా ఆటోమేటిక్ స్టార్టర్స్ వంటి పరికరాలను ఈ సంస్థ తయారు చేస్తోంది. 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ పెంచి అత్యాధునిక పరిశ్రమను స్థాపించనుంది. మొదటి దశ విస్తరణ కోసం రూ. 200 కోట్ల ప్రణాళికాబద్ధమైన పెట్టుబడికి ప్రణాళికలు రూపొందించింది. రాబోయే 18 నెలల్లో నూతన పరిశ్రమను ప్రారంభించాలనే యోచనలో ఉంది.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కరోనా తర్వాత పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం సంతోషంగా ఉందన్నారు. అనేక మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. జపాన్ అద్భుతమైన టెక్నాలజీ ఉపయోగించుకొని ముందుకు వెళుందన్నారు. దండు మైలారంలో అతిపెద్ద పారిశ్రామిక పార్కు తీసుకొచ్చామన్నారు.ఇండియాలో తమ ఉత్పత్తుల తయారు వేగవంతం చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గరిమెళ్ల స్పష్టం చేశారు. కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఎక్కువ సామర్థ్యంతో ఉత్పత్తులు చేస్తామని ప్రకటించారు. మంత్రి కేటీఆర్ తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. చందనవెల్లిలో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.

## 2024 లో బీజేపీని గద్దె దించడమే తన లక్ష్యం

### సీఎం నితీష్ కుమార్



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఉమ్మడిగా పోరాడి బీజేపీని గద్దె దించాలని బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సూచించారు. 2024 లో బీజేపీని గద్దె దించడమే తన లక్ష్యమన్నారు. ఇదే సమయంలో బిహార్ సీఎం పదవికి పోటీలో ఉండనని కూడా స్పష్టం చేశారు. తదుపరి అసెంబ్లీ ఎన్నికలను తేజస్వీ యాదవ్ నేతృత్వంలో ఎదుర్కొంటామని చెప్పారు. సోమవారం పాట్నాలో జరిగిన మహాకూటమి ఎమ్మెల్యేల సమావేశంలో నితీష్ మాట్లాడారు. సమావేశంలో చర్చించిన విషయాలను ఆర్థిక మంత్రి విజయ్ చౌదరి మీడియాకు చెప్పారు.

కేంద్రంలో మరోమారు అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నదని నితీష్ తెలిపారు. బీజేపీని ఎదుర్కోవడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. తనకు మరోసారి సీఎం పదవిలోకి రావాలన్న కోరికగానీ, ప్రధాని పీఠం ఎక్కాలన్న కోరికగానీ లేవన్నారు. 2025 లో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికలను తేజస్వీ యాదవ్ ఆధ్వర్యంలోనే పార్టీ కొట్లాడుతుందని స్పష్టం చేశారు. ఇవన్నీ జరగాలంటే ప్రతిపక్ష పార్టీలన్నీ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. మద్యనిషేధంపై చర్చ సందర్భంగా మద్యనిషేధానికి అన్ని పార్టీ మద్దతు లభించిందని, ఇప్పుడు ప్రశ్నించడంలో ఎలాంటి అర్థం లేదన్నారు.

## పెచ్చులు ఊడుతున్న పెబ్బేరు బస్టాండ్






వార్త మిర్రర్ పెబ్బేర్.

....నేషనల్ హైవే 44 లో ఉన్న పెబ్బేరు బస్టాండ్ లో నిత్యం వందలమంది ప్రయాణికులు వస్తూ పోతుంటారు. ఇటువంటి బస్టాండ్ యొక్క పై స్లాబ్ పెచ్చులు ఊడుతుంది. పొరపాటున ఏ ప్రయాణికులు నెత్తిన పడ్డ ప్రమాదాలకు గురి అయే అవకాశం ఉంది. ప్రయాణికులు అంటున్నారు. కావున స్థానిక నాయకులు, అధికారులు సంబంధిత శాఖ దృష్టికి తీసుకువెళ్లి ప్రమాదానికి గురికాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు..

## మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ జాతికి క్షమాపణ




## చెప్పాలని డిమాండ్ చేసిన.

**టీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య**

యాదాద్రి వార్త మిర్రర్

పార్లమెంట్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చేసిన వాక్యాలు వెంటనే వెన్నక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీర్ల అయిలయ్య మాట్లాడుతు. పార్లమెంట్ సమావేశాల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,తెలంగాణ ఎంపీల పై చేసిన వ్యాఖ్యలన తీవ్రంగా కండిస్తున్నామని తెలిపారు.ఒక తోటి ఎంపీ మాటలు వక్రీకరిచటంచాలా బాధాకరమని అన్నారు.మతాల మధ్య,కులాల మధ్య ,చిచ్చు పెట్టి మిగతా వారిని వక్రీకరిచటం తీవ్రంగా ఖండిస్తూన్నమని తెలిపారు.తోటి ఎంపీ అనే గౌరవం లేకుండా మీ తెలంగాణ వాళ్లకు హిందీ రాదు అని,తెలంగాణ వారిని బయట నిలపెట్టమని చెప్పడం తెలంగాణ ను హేళన చేసినట్టు ఉందని తెలిపారు.భారతదేశం మొత్తంలో తెలుగు భాషకు ఒక గౌరవం ఉందని అలాంటి భాష ను తెలంగాణ రాష్టాన్ని మంత్రి నిర్మల సీతారామన్ హేళన చేసినట్టు స్పష్టమైందని తెలిపారు..పార్లమెంట్ సమావేశంలో హేళన చేసే మాటలను వెనక్కి తీసుకొని తోటి ఎంపీలకు,తెలంగాణ ప్రజలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.



## అయ్యప్ప దీక్ష ఇరుముడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న

**టీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య**

యాదాద్రి వార్త మిర్రర్

రాజపేట మండలం చెల్లూరు గ్రామంలో అయ్యప్ప స్వాములు 41 రోజుల దీక్ష పూర్తి చేసుకొని శబరిమలైకు వెళ్తున్న సందర్భంగా ఇరుముడి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఆయిలయ్య స్వాములను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అయ్యప్ప నియమాలను పాటించాలని భక్తి మార్గంలో నడవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## రైతుబంధు సమితి జిల్లా

## అధ్యక్షుడిగా చింతా రెడ్డి శ్రీనివాసరెడ్డి



మిర్యాలగూడ వార్త మిర్రర్ రైతు సమన్వయ సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని వారి నివాసంలో కలిసి శాలువ కప్పి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన యువనేత, ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, వారి వెంట మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పాదురి సంజీవ్ రెడ్డి, మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, పూసపాటి రాజయ్య, బొమ్మరబోయిన రామారావు, తిరంశెట్టి కోటేశ్వరరావు, చిరుమామిళ్ళ వేణుగోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ సర్వేల కోసం అశాలకు పారితోషకం ఇవ్వాలని డిసెంబర్16న కలెక్టరేట్ ముందు ధర్నా

**కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు**

యాదాద్రి వార్త మిర్రర్

లెప్రసీ సర్వేలకు పారితోషకం ఇవ్వాలని,స్కూటమి డబ్బాలను ఆశాలతో మోపించవద్దని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16 న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అద్యక్షులు కల్లూరి మల్లేశం ఆశాలకు పిలుపు ఇచ్చారు

ఆశాల సమస్యలు పరిష్కరించాలని డి ఎం %ఐ% హెచ్ ఓ కి అశా యూనియన్ నాయకురాళ్ళతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఇంటి ఇంటికి తిరిగి లెప్రసీ సర్వేలను చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని కానీ సర్వేలు చేస్తున్న ఆశాలకు అదనపు పారితోషకం ఇవ్వడం లేదని విమర్శించారు. స్కూటమి తెమడ డబ్బాలు ఆశాలతో మోపించే విధానం రద్దు చేయాలని,ఆశాలకు ఫిక్స్ వేతనం నిర్ణయించి ఇవ్వాలని , ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా డిసెంబర్ 16 న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి మన శక్తిని చాటాల్సిందిగా ప్రతి ఆశా కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, బొల్లెపల్లి పిహెచ్



సి అద్యక్షురాలు పల్లెపాటి జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు పుష్ప,నాయకురాలు ప్రమీల, జయమ్మ,పావని, లత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి

**తాజ్పూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు. ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్



ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం రైతుల గురించి ఆలోచిస్తూ కెసిఆర్ రైతు కాబట్టే రైతుల బాధలు తెలుసు కనుక సీఎంగా కాకుండా రైతుగా ఆలోచిస్తాడు ఉచిత కరెంటు తో పాటు రైతు భీమా రైతు బంధు సబ్సిడీ విత్తనాలు ఎరువులు వరికారాలు రుణమాఫీ వంటి పథకాలతో దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నాడు రైతుల గురించి రైతు వేదికలను నిర్మించిన ఏకైక సీఎం కేసీఆర్ రైతులు ఆయనకు రుణపడి ఉంటారని అన్నారు బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

## భారత రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీ మరో విప్లవం

**భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగం పాండు**

యాదాద్రి వార్త మిర్రర్



బిఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో తెలంగాణ బిడ్డ కేసీఆర్ ప్రధాని పీఠం అధిరోహిస్తే రైతు రాజ్యస్థాపన, పట్టణీకరణ అనగారిన వర్గాలకు ఆర్థిక చేయూత సంస్కరణలకు కర్మాగారం లాంటి పథకాలు, తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా విస్తరణకు చోటు చేసుకుంటుందని అన్నారు. విద్యా వైద్యం హరిత పట్టణాలు వైకుంఠధామాలు మౌలిక సదుపాయాలు ప్రజల జీవన విధానం మెరుగుపరిచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారని ఇదే స్ఫూర్తి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందన్నారు. భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగం పాండు

# రాజకీయ ఉద్యోగాలు పంపిణీ చేయనున్న కేసీఆర్

**ధ్వజమెత్తిన బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్...**

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్...

తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు తన కొత్త రాజకీయ సంస్థ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో కొంతమంది నేతలకు ఉపాధి కల్పించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్ ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్రంలో విద్యావంతులైన యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. అయితే ఇప్పుడు కొందరు నేతలకు రాజకీయ ఉద్యోగాలు పంచేందుకు సిద్ధమవుతున్నారని రవి గౌడ్ అన్నారు.

కేసీఆర్ నేతృత్వంలోని ఈ అవినీతి రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలంగాణ ప్రజలు సంకల్పించగా, ఆయన తన కుటుంబంతో కలిసి అవినీతిలో కూరుకుపోయిన డబ్బుతో తాను కొత్తగా ప్రారంభించిన పార్టీని ప్రమోట్ చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు అని

వివిధ రాష్ట్రాల్లో తమ పార్టీలను వదిలివేయబడిన లేదా పక్కనపెట్టబడిన కొంతమంది రాజకీయ నాయకులకు %దీ=ూ% పునరావాస నిలయంగా ఉంటుందని, టిఆర్ఎస్ ఆవిర్భవించినప్పుడు రాజకీయ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, తెలంగాణ ప్రజల మనోభావాలను ఉపయోగించి కెసిఆర్ తన అధికారాన్ని కైవసం చేసుకున్నారని రవి గౌడ్ ఆరోపించారు.



భారతదేశ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు ఆయన ప్రభుత్వానికి దాని అభివృద్ధి పనులకు మద్దతు ఇస్తున్నారు మరియు వారి కులం మరియు మతంతో సంబంధం లేకుండా అందరి కోరికలను నెరవేరుస్తున్నారు, రవి గౌడ్ అన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలను మార్చడంలో పూర్తిగా విఫలమైనప్పుడు జాతీయ పాత్ర పోషించాలని భావిస్తున్న సీఎం కేసీఆర్ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. కొత్త రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తెలంగాణ ప్రజల మనోభావాలను దుర్వినియోగం చేసి, పొత్తుల, వాగ్దానాలతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు.

తమ వాగ్దానాలతో రాజకీయ మైలేజీని పొందాలనుకునే ఉచితాలు అని పంచుతూ పన్ను చెల్లింపుదారుల డబ్బు దుర్వినియోగం గురించి ప్రధాని మోడీ ఇప్పటికే హెచ్చరించినందున ప్రజలను ఆకర్షించే ప్రయత్నంలో కేసీఆర్ యొక్క తప్పుడు వాగ్దానాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పాలకూరి రవి గౌడ్ అన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం:ఉప్పల్ ఎమ్మెల్యే

నాచారం,వార్త మిర్రర్,డిసెంబర్13:

నాచారం డివిజన్ లోని ఎర్రగుంట కు చెందిన బిఆర్ఎస్ (టిఆర్ఎస్) కార్యకర్త గడిపే శ్యామ్ గత కొద్దికాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన విషయం విధితమే.క్రియాశీలక సభ్యత్వం పొంది రోడ్డు ప్రమాద అనంతరం మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు మంజూరైన రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును గడిపే శ్యామ్ కుటుంబ సభ్యులకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ కార్యకర్త టిఆర్ఎస్ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.గడిపే శ్యామ్ దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి కాబట్టి దళిత బంధు పథకం వారి కుటుంబానికి వర్తింప చేస్తామని,వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,స్థానిక కార్పొరేటర్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శ్రీమతి శాంతి సాయి జన శేఖర్,బిఆర్ఎస్ (టీఆర్ఎస్) సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,గరికె సుధాకర్,కాటేపల్లి రవీందర్ రెడ్డి ,భూపాల్ రెడ్డి,పోగుల వెంకటరమణారెడ్డి,కృష్ణారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నాచారం డివిజన్ బిఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డి,ప్రధాన కార్యదర్శి కోరపాక అంజి,వేముల మారయ్య,శ్రీరామ్



సత్యనారాయణ, టేకులపల్లి రామచందర్,కట్ట బుచ్చన్న గౌడ్,విట్టల్ యాదవ్,దాసరి కర్ణాకర్,రఫిక్,జబ్బర్ బాయ్,భాను, వాసు,తిరుమల్,మహేష్,కృష్ణ శ్రీధర్,కెప్టెన్ రవి, నర్సింగరావు,నజరీన్,వాణి గడిపి శ్యామ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మాజీ శాసనసభ్యురాలు

## గడ్డం రుద్రమదేవి కన్నుమూత..

**పరామర్శించిన నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి....**

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్...



నల్లగొండ మాజీ శాసన సభ్యురాలు గడ్డం రుద్రమదేవి (65) నల్లగొండ పట్టణంలోని రామగిరి తన సొంత నివాసంలో గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రుద్రమదేవి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వారి వెంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మందడి సైదిరెడ్డి , వైస్ చైర్మన్ శ్రీ అబ్బగోని రమేష్ మరియు కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, నాయకులు నివాళులు అర్పించడం జరిగింది

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నాచారం,వార్త మిర్రర్,డిసెంబర్13:

మలక్ పేట్ ఏసీపీ ఎన్.వెంకటరమణ అమ్మాయి పెళ్లికూతురు వివాహ వేడుకకు ఉప్పల్ ఎమ్మెల్యే బెతి సుభాష్ రెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు.ఏసీపీ వెంకటరమణ గతంలో కుషాయిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు.నాచారంలో నివాసం ఉంటున్న వెంకటరమణ స్వగృహంలో మంగళవారం జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలి

**చిట్యాల వార్తా మిర్రర్:**

బాలల పరిరక్షణ కమిటీ

చిట్యాల పురపాలక పరిధిలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపాలిటీలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకముందే బాలల కు బాల్య వివాహాలు చేయకూడదని బాల్యవివాహాలు అరికట్టే బాధ్యత అందరి మీద ఉందని, బడికి వెళ్లే వయసు వారిని బడిలో చేర్చాలని ప్రతి తల్లిదండ్రులు బాధ్యతని బాల కార్మికులు చేయకూడదని, ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతుంది కాబట్టి రాబోయే రోజుల్లో చాలా నష్టం జరుగుతుంది కావున ప్రతి స్కానింగ్ సెంటర్ పై నిఘా పెట్టాలని లింగనిర్ధారణ అరికట్టి కడుపులోనే ఆడపిల్లను చంపడం జరుగుతుంది వివక్ష చూపడం జరుగుతుంది లైంగిక వేధింపులు ఆడపిల్ల పై అధికంగా జరుగుతున్నాయి వీటిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అవుతుంది కాబట్టి చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకోవాలని ఈ కమిటీలో నే సభ్యుల బాధ్యత అవుతుంది నేటి బాలలే రేపటి పౌరులు తీర్చిదిద్దాలని వారి హక్కులకు భంగం కలగకుండా చూసే బాధ్యత బాలల పరిరక్షణ కమిటీ బాధ్యత అని మాట్లాడడం జరిగింది ఈ కమిటీకి చిట్యాల



చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కన్వీనర్ రామ్ దుర్గా రెడ్డి సూపర్వైజర్ రోజా ఏఎన్ఎం సరళ సభ్యులుగా ఉపాధ్యాయులు బి బిక్షపతి, కోనేటి కృష్ణ, సిలివేరు శేఖర్, రుద్రవరం యాదయ్య, పందిరి గీత ,గుండెబోయిన సైదులు, పశా బోయిన సైదమ్మ, జిట్టా సరోజ, ఎస్సై ధర్మ, పి సత్యనారాయణ, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, అంగడి వాడి టీచర్లు అరుణ ,అపర్ణ ,బుజ్జమ్మ ,వీ జ్యోతి కృష్ణవేణి ,వరమ్మ ,ఆశా వర్కర్లు నిర్మల, భాగ్య సైదమ్మ ,సునీత ,కిశోర బాలికలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయిలో క్రీడలలో రాణించిన క్రీడాకారునికి ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ వార్త మిర్రర్:**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన పసుపులేటి శ్రీ చరణ్ కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మోడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భముగా మున్నూరుకాపు మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ 10000/- రూ?లుఆర్థిక సహాయం సామాజిక సేవాత్ముడు బత్తుల లక్ష్మారెడ్డి చేతులమీదుగా అందించడం జరిగినది. మునుముందు జరుగు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రుణాల్ రెడ్డి,తెలకపల్లి ధర్మేంధ్ర,భువనగిరి అంజి తదితరులు పాల్గోన్నారు.

## కెస్లి బాయ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత



**వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 13**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలోని కేస్లీ తండా గ్రామపంచాయతీలో స్వర్గస్తురాలైన మాజీ సర్పంచ్ కేస్లీబాయి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె యొక్క విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కెస్లిబాయి విగ్రహానికి పూల నివాళు లర్పించి ఆమె చేసిన సేవలను కొనియాడుతూ ఆమె ఆశయాలను సాధించాలని మండల ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ తుమ్మల కుంట సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్ మాజీ ఎంపిటిసి యాదయ్య మాజీ సింగల్ విండో డైరెక్టర్ పాండు లక్ష్మారెడ్డి జైపాల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి రాఘవేందర్ కేసిలమ్మ కుమారులు బాల్యనాయక్ చంద్రు నాయక్ మనుమడు శంకర్ నాయక్ మరియు జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు విజేందర్ పవార్ మల్లేష్ కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం



**తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 13**

తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మివే%శీ%కటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు స్వామి వారి హుండీ ఆదాయం లెక్కించడం జరిగింది. హుండీ ఆదాయం మొత్తం 44,374 రూపాయలు రావడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,ఆలయ ఈ ఓ మోహన్ రావు ,అర్చకులు నర్సింహులు అయ్యగారు,మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్,వార్డుసభ్యులు ఆంజనేయులు, అనురాధతిరుపతి,గ్రామ నాయకులు పార్థు,ఆంజనేయులు,శ్రవణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి , రామదాసు, నిమ్మల జంగయ్య,కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వెంకటేష్ యువకులు శ్రీకాంత్ రెడ్డి,రాకేష్ చారి,శివ, అటెండర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నాగిళ్ల యాదయ్య సేవలు మరువలేనివి

**చిట్యాల వార్తా మిర్రర్:**



చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం మాజీ సర్పంచ్ కా, నాగిళ్ల యాదయ్య సేవలు చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండలం శివనేనిగూడెం గ్రామంలో సిపిఎం నాయకులు నాగిల్లు యాదయ్య వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం పని చేయడమే యాదయ్య కు నిజమైన నివాళులని ,పార్టీని,వివిధ ప్రజా సంఘాల సభ్యత్వాలు పూర్తి చేసి ప్రజాసంఘాలను పునర్నిర్మానం చేయాలని అన్నారు.యాదయ్య ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్, ఐతరాజు నర్సింహ, నాగిళ్ళ సుగుణమ్మ, కిరణ్, వంగూరి మహేందర్, మైల బిక్షం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ షాప్ అసోసియేషన్ ఎన్నిక...

**అధ్యక్షులు బొట్ల రవి సామ్రాట్**

**పరకాల : వార్త మిర్రర్**



పరకాల పట్టణంలో ఎంఎన్ రావు గార్డెన్ లో మొబైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బోట్ల రవి సామ్రాట్, ప్రధాన కార్యదర్శిగా గంద్ర శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా పల్నాటి సతీష్, సహాయ కార్యదర్శిగా కందుకూరి గిరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా మారేపల్లి ప్రభాకర్, సంగా పురుషోత్తం, దార్న సునీల్ కుమార్, ప్రచార కార్యదర్శి నాగేంద్ర, జూపాక ప్రదీప్, కోశాధికారులుగా దాసరి వెంకటేశ్వర్లు, బలభద్రుల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా మనోజ్ రాజు రాహుల్ అజయ్ ప్రవీణ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొట్ల రవి సామ్రాట్ మాట్లాడుతూ. మొబైల్ షాప్ యజమానులకు ఎలాంటి సమస్యలు వచ్చిన అందరికీ అందుబాటులో ఉంటానని మొబైల్ షాపుల అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. పరకాల మండల మొబైల్ షాప్ యజమానులు నాపై నమ్మకంతో అధ్యక్షులుగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్.**

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మహేశ్వర నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంత్రి నివాసంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 9 వ డివిజన్లో నివాసం ఉండే ఇద్దరికీ మంజూరైన రమేష్ కు మంజూరైన రూ. 25000 వేల ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కును మరియు .కుమార స్వామి కి మంజూరైన 32,000 రెండు చెక్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 9 వ డివిజన్ ఇంచార్జ్ రామిడి నర్సిరెడ్డి పాల్గొన్నారు .చెక్ అందుకున్న కుటుంబ సభ్యుడు తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

## పాము కాటుకు గుర్తైనా పాఠశాల విద్యార్థిని.

**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్.**



రంగారెడ్డి జిల్లా: షాద్ నగర్ నియోజకవర్గం చౌదరి గూడ మండలం పెద్ద ఎల్కిచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థిని అక్షిత పాము కాటు గురైన సంఘటన కలకలం రేపింది. టాయిలెట్ కు వెళ్లిన విద్యార్థిని కి పాము మూడు కాట్లు వేయడం తో అక్షిత ప్రమాదాని గురికావడంతో తోటి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. ఆ పాఠశాలలో పరిశుభ్రత లేదని టాయిలెట్లు చెత్తతో నిండిపోవడంతో దుర్గంధం దుర్వాసన గా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు చికిత్స నిమిత్తం అక్షిత ను హాస్పత్రికి తరలించారు

## ఢిల్లీ గడ్డమీద మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ఎస్ నాయకులు



**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్.**

తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత్ రాష్ట్ర సమితి గా ఆమోదం అనంతరం

రేపు న్యూ ఢిల్లీ లో జాతీయ పార్టీ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంటెస్ట్ కొత్త మనోహర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజి ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి

బడంగ్ పేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బొళ్ళారం వెంకట్ రెడ్డి సరూర్‌నగర్ మండల మాజీ టిఆర్ఎస్ అధ్యక్షుడు యాతం బాల్ రాజ్ యాదవ్ యవజన విభాగం అధ్యక్షుడు సంతోష ముదిరాజ్ తదితరులు ఢిల్లీ కి చేరుకున్నారు.

## రాంపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం

**తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 13**



తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మివే%శీ%కటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు స్వామి వారి హుండీ ఆదాయం లెక్కించడం జరిగింది. హుండీ ఆదాయం మొత్తం 44,374 రూపాయలు రావడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,ఆలయ ఈ ఓ మోహన్ రావు ,అర్చకులు నర్సింహులు అయ్యగారు,మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్,వార్డుసభ్యులు ఆంజనేయులు, అనురాధతిరుపతి,గ్రామ నాయకులు పార్థు,ఆంజనేయులు,శ్రవణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి , రామదాసు, నిమ్మల జంగయ్య,కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వెంకటేష్ యువకులు శ్రీకాంత్ రెడ్డి,రాకేష్ చారి,శివ, అటెండర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నాగిళ్ల యాదయ్య సేవలు మరువలేనివి

**చిట్యాల వార్తా మిర్రర్:**



చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం మాజీ సర్పంచ్ కా, నాగిళ్ల యాదయ్య సేవలు చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండలం శివనేనిగూడెం గ్రామంలో సిపిఎం నాయకులు నాగిల్లు యాదయ్య వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం పని చేయడమే యాదయ్య కు నిజమైన నివాళులని ,పార్టీని,వివిధ ప్రజా సంఘాల సభ్యత్వాలు పూర్తి చేసి ప్రజాసంఘాలను పునర్నిర్మానం చేయాలని అన్నారు.యాదయ్య ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ మండల నాయకులు నారబోయ్న శ్రీనివాసులు, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్, ఐతరాజు నర్సింహ, నాగిళ్ళ సుగుణమ్మ, కిరణ్, వంగూరి మహేందర్, మైల బిక్షం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల స్మశాన వాటిక పనులను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామంలో ముస్లింల స్మశాన వాటిక (కబరస్తాన్) చుట్టు జిల్లా పరిషత్ నిధులు నుండి 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణం మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన బీ. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్, రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య గౌడ్ జంగయ్య,శ్రీశైలం సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం

## రేగొండ మండల అధ్యక్షుడిగా గండు కుమారస్వామి

రేగొండ : వార్త మిర్రర్



బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల అధ్యక్షుడిగా సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన గండు కుమారస్వామిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి వడ్లకొండ వేనన్న ఆదేశాల మేరకు నియామకపు ఉత్తర్వులను జారీ చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ప్రకటించారు. గండు కుమారస్వామి మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పోషించడమే కాకుండా..బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తున్నందున ప్రజలు ఆయన సేవలను గుర్తించి సుల్తాన్పూర్ గ్రామ ఎంపీటీసీగా ఎన్నుకోవడం జరిగిందని మహేందర్ గౌడ్ తెలిపారు. ఆయన సేవలను వినియోగించుకొని రానున్న రోజుల్లో బీసీ సంక్షేమ సంఘాన్ని మండలంలో బలోపేతం చేసి బీసీలకు రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేసేందుకు బీసీ కులాలను ఏకతాటిపైకి తేవడమే లక్ష్యంగా పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన గండు కుమారస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన బీసీ సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థిని విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్




కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్:

చర్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు,భోజనం ప్లేట్లను అందజేశారు.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటు పుస్తకాలు,ప్లేట్లు,క్రీడా సామాగ్రిలతోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం,పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందన్నారు.ప్రధానోపాధ్యాయురాలు తమ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలపై రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి వారికి కావలసిన పాఠశాలకు కంప్యూటర్ పరికరాన్ని తన వంతు సహాయంగా అందజేస్తానని హామీ ఇచ్చారు.

## కేంద్ర మంత్రి నిర్మల

## సీతారామన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



**జరుపుల లక్ష్మి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి**

**దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్**

దేవరకొండ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్ష్మి-తిరుపతి నాయక్ మంగళవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి పై కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చేసిన వ్యక్యలను ఖండించారు.చట్ట సభలో పార్లమెంటు సాక్షిగా రేవంత్ రెడ్డి హిందిలో ప్రశ్నించిన విధానాన్ని ఉద్దేశించి మీరు హింది భాష సరియైన రీతిలో మాట్లాడలేదని వ్యంగ్యంగా మాట్లాడటం చాలా బాధకరం విషయమని,తక్షణమే రేవంత్ రెడ్డి కి క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశానికి దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు సాయి నాయక్,చరణ్,రమావత్ మ్యోతిలాల్ నాయక్(ఎంపీటీసీ),సుబ్బు,మధు నాయక్ మరియు సోషల్ మీడియ జాతీయ కోఆర్డినేటర్ పానగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ మార్కెట్ కమిటీ

## చైర్మన్ పదవిని మాదిగలకు కేటాయించాలి

**-ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ వార్త మిర్రర్**



మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాదిగలకే ఇవ్వాలని మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విరేకుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ మచ్చ ఏడుకొండలు మాదిగ మాట్లాడుతూ

మిర్యాలగూడ అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సీ రిజర్వేషన్ అయినందున తెలంగాణ రాష్ట్రంలో మరియు మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎస్సీలలో అత్యధికంగా ఉన్నటువంటి మాదిగ సామాజిక వర్గం తమ సామాజిక వర్గానికి చెందిన మాదిగలలో విద్యావంతుడైన రాజకీయంగా ఎటువంటి మచ్చలేని నిస్వా ర్థ సేవకుడైన మాదిగ వ్యక్తికే మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలని అన్నారు. మిర్యాలగూడ మహాజన సోషలిస్ట్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ మరియు మండల కమిటీ పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ మండల ఇన్చార్జ్ సంద్ర నాగరాజు , దైద రవి , పుట్టల రవి , మడుపు శ్రీనివాస్ ,అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి చిలుముల నరసింహ ,నూకపంగా మోహన్, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మంద శ్రీనివాస్ , అవి రెండ్ల సందీప్, దైద రాజీవ్, మేకల పవన్ కళ్యాణ్ దామరచర్ల మహాజన సోషలిస్ట్ పార్టీ ఇంచార్జ్ యాంపొంగు ప్రసాద్, గూడపూరి సైదులు ,ఆకారం రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల కు కల్యాణలక్ష్మీ పథకం వరం -ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్**

**మరియు ఎల్ ఓ సి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**రామన్నపేట వార్తా మిర్రర్:**

నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్న పేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ మరియు 08 మందికి 2 లక్షల 50 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ మరియు రామన్న పేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన %దీ%. శివ కుమార్ అత్యవసర వైద్య సేవల కొరకు రూ.2లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును మంజూరు చేయించి నేడు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు

ఎమ్మెల్యేమాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ మన తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం..అన్నారు.

పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ,షాది ముబారక్ పథకం నిలిచింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతీ పథకం వెనక ఓ మానవీయకోణం దాగి ఉంది.

అన్ని వర్గాల ప్రజల ముఖంలో ఆనందం చూడాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం.గత ప్రభుత్వాలు ఏనాడు పేదింటి ఆడబిడ్డల వివాహానికి డబ్బులు సహాయం చేయలేదు.మహిళా సాధికారత మహిళల సంక్షేమ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది.

మన తెలంగాణ సర్కారుకు ఎల్లప్పుడూ మీ అందరి దీవెనలు ఉండాలి, ఆశీర్వాదం కావాలి అండగా నిలవాలి అన్నారు.

పేదల సంతోషమే కేసీఆర్ లక్ష్యం..అందరూ ఆత్మాభిమానంతో బ్రతకాలన్నదే వారి ఆకాంక్ష

కేసీఆర్ ఈ రాష్ట్రమే తన కుటుంబం అన్న కోణంలో ఆలోచిస్తారు. అందుకే కళ్యాణలక్ష్మి,కేసీఆర్ కిట్,రైతు బంధు, రైతు భీమా,దళిత బంధు,సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి పథకాలు వచ్చాయి.

అన్ని వర్గాల ప్రజలు సగౌరవంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం..

పేదింటి ఆడబిడ్డలకు అమ్మవడి, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, పథకం అమలు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలి :జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ జె. సురేందర్ రెడ్డి






**- గణపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పి**

**గణపురం : వార్త మిర్రర్**

అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా గణపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పిఎస్ లో నిర్వహించే జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్ రికార్డులను పరిశీలించారు. ప్రజలకు సిబ్బంది అందిస్తున్న సేవలపై పోలీస్ స్టేషన్ నిర్వహణ సమస్యల గురించి, ఎస్సై అభినవ్ ను అడిగారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. సిబ్బంది అందరూ నూతన సాంకేతిక పరిజ్ఞానంపై తప్పక అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, పాత నేరగాళ్లపై నిఘా పెట్టాలని, పోలీసులు ఎవరి వర్టికల్లో (విభాగం) వారు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, సిబ్బందికి సూచించారు. పోలీసులు తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, మహిళా భద్రత గురించి అవగాహన కల్పించాలని, బ్లూ కొల్ట్, పెట్రో కార్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణ తక్షణమే స్పందించి ,సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని బాధితుల సమస్యలను సావధానంగా వినాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉండకుండా పనిచేయాలని, ఎస్సై అభినవ్ కు ఎస్పి గారు సూచించారు. ఈ పీఎస్ తనిఖీ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు, చిట్యాల సిఐ పులి వెంకట్, సిసి ఫసియుద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా



**-ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు**

**తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం**

**-పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

**-దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

**దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ :**

దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని 20వ వార్డులో రూ.30లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అని ఆయన కోరారు. పట్టణాల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే ధృడ సంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇండ్లకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు.పట్టణంలో అహ్లాదాన్ని పంచే మినీ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు .దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీల జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు.గజ్వేల్ లో ఏ విధంగా అభివృద్ధి జరిగిందో అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని పట్టణాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారు అని తెలిపారు.పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి షాదీముబారక్, ఆసరా పెన్షన్లు, అమ్మఒడి, కేసీఆర్ కిట్, దళిత బంధు, వంటి మరెన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు, చింతపల్లి మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వాడిత్య దేవేందర్,గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పొన్నబోయిన సైదులు,మూడవత్ జయప్రకాష్ నారాయణ,మహమ్మద్ రైస్,బొడ్డుపల్లి కృష్ణ,తౌఫిక్ ఖాద్రీ,ఇలియస్,గాజుల రాజేష్,నిరంజన్,కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు,స్థానిక కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరిశ్రీశేలం,నేతల శ్రీను, యన్.ఏన్ చారి,బాబా,తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ :**

దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలమార్చుకోవాలి అని ఆయన అన్నారు.చింతనతో మానసిక ప్రశాంతత అని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి పెద్ద పీట వేసింది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,జడ్పీటీసీ మారుపాకుల ఆరుణ సురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య,ఉజ్జిని విద్యాసాగర్ రావు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు,చింతపల్లి మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వాడిత్య దేవేందర్ నాయక్,ముడవత్ జయప్రకాష్ నారాయణ,పొన్నబోయిన సైదులు,మహమ్మద్ రైస్,బోడ్డుపల్లి కృష్ణ,చంద్రమౌళి, రాం రెడ్డి,జగన్,కాలేదు,తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ప్రజలకు నిర్మల సీతారామన్ క్షమాపణ చెప్పాలి




**మండల యువజన కాంగ్రెస్ కమిటీ**

**కొండమల్లేపల్లి డిసెంబర్ 13 వార్త మిర్రర్ :**

స్థానిక కొండమల్లేపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ లో టీపీసీసీ అధ్యక్షులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హిందీలో ప్రశ్నిస్తుండగా తెలంగాణ నుంచి వచ్చిన వారికి స్పష్టమైన హిందీ రాదు అని నేను కూడా అదేవిధంగా సమాధానం చెబుతానని మాట్లాడటం ఇది తెలుగు బిడ్డలకు ఈకేంద్ర ప్రభుత్వం అవమానించారని,

మోడీ పాలనలో రూపాయి పతనం, ధరల పెరుగుదల, దేశాన్ని అప్పుల కుప్పగా మార్చిన వైనం పై లోక్ సభలో ప్రభుత్వాన్ని నిలదీసిన రేవంత్ రెడ్డికిసమాధానం చెప్పలేక తెలంగాణ భాషపై, యాశపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిర్మల సీతారామన్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో మంగ్య నాయక్, సేవ నాయక్, మహేందర్, కార్తీక్,రవి ,రాము తదితరులు పాల్గొన్నారు...

## ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి అభినందనలు



**ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్**
**సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు**

**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 13**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి అభినందనలు తెలిపిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ వారు మాట్లాడుతూ రేపు మనదేశ రాజధాని ఢిల్లీ లో నూతన భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) కేంద్ర పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి మన అధినేత సి ఏం కేసీఆర్ పిలుపు మేరకు దేశ ప్రజల కోరిక కళ నెరవేర్చాలని మన తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను దేశానికే ఆదర్శమని బంగారు భారతదేశం చేయాలని దేశంలో కూడా తెలంగాణ కి ఇచినట్టుగా వ్యవసాయనికి 24 గంటల కరెట్ కల్యాణ లక్ష్మీ మిషన్ భగీరథ రైతు భిమా పథకాలు దేశానికే ఆదర్శమని జాతీయ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఈరోజు ఢిల్లీ బయలు దేరిన మన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వెళ్తున్న శుభ సందర్భంగా ని కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేషము ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ తోట గిరి యాదవ్ వెల్దండ రైతు కన్వీనర్ భాస్కర్ రావు ఆమనగల్లు మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ విట్టాయిపల్లి రమేష్ రవి గౌడ్ పరమేష్ విజేందర్ కె అల్లజి శ్రవణ్ గౌతమ్ రవి తదితరులు పాల్గొన్నారు

# రజక సంఘం అధ్యక్షుడు గోలి బిక్షమయ్య



**ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక.**

**చిట్యాల వార్త మిర్రర్:**

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షుడు గోలి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఈరోజు నార్కట్ పల్లి లోని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసంలో కలిసినారు. కేసీఆర్ ప్రభుత్వసంక్షేమపథకాలకు,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులు అయ్యి, మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా వారి నాయకత్వం లో పని చేసేందుకు ఈరోజు పార్టీ కండువా కప్పుకొని బి ఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.ఆ తరవాత జరిగిన సమావేశంలో గ్రామానికి కమ్యూనిటీ హాల్ ,రజకులు కులదైవం మడివాల దేవాలయం నిర్మాణం కావాలని కోరడం జరిగింది అందుకు గాను ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.



**కబడ్డీ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

నేషనల్ కబడ్డీ మీట్ భోపాల్ (మధ్యప్రదేశ్) లో సెకండ్ స్థానంలో నిలిచిన షీల్డ్ సాధించిన నార్కట్ పల్లి క్రీడాకారులు ఈరోజు ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారులను అభినందించి,శుభాకాంక్షలు తెలిపిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరికలు”

**-నియోజకవర్గంలో కొనసాగుతున్న పార్టీ చేరికలు**
**-టిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికి ఆదర్శం**
**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

**కొండ మల్లేపల్లి డిసెంబర్ 13 వార్త మిర్రర్**

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లెపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన 50మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ లో చేరిన నాయకులను కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో లక్ష 60వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు.రైతులకు అండగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు



శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు.టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ,

నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,శిరందాసు కృష్ణయ్య,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షలు రమావత్ దస్రు నాయక్,జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి,చింతపల్లి మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,ఉజ్జిని విద్యాసాగర్ రావు,గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,బచ్చనబోయిన ఇద్దయ్య,రామకృష్ణ, పోషమోని శ్రీను,పంగా శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని బాధిత కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 30,000/ వేల రూపాయల ఆర్థిక సాయం

**జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్**

**కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 13**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు ఈ ఒక్క రోజే మండలంలోని పలు మృతుల కుటుంబాలను పరామర్శించి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున మృతుల కుటుంబాలకు 30,000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.పల్లెచెల్క తండా గ్రామ పంచాయతీకి చెందిన శ్రీను, దోళి.

మైసిగండి గ్రామానికి చెందిన జంగమ్మ.మక్తమాదారం గ్రామానికి చెందిన హరికూటపు గోపాల్, లింగారి సాయమ్మ .ముదివెన్ గ్రామానికి చెందిన ఈర్లపల్లి లక్ష్మమ్మ.గత వారం 10 రోజుల క్రితం మండలంలో మృతి చెందిన కుటుంబాలను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులలో మనోధైర్యం నింపి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. అనంతరం మండలంలోని రావిచెడు గ్రామంలో పర్యటించి, రావిచెడు గ్రామం నుండి మద్దెలకుంట తండా వరకు జరుగుతున్న బీటీ రోడ్డు పనులను పరిశీలిచారు. మద్దెలకుంట తండాలో జరుగుతున్న అంగన్వాడి భవన పనులను పరిశీలించారు. తదుపరి రావిచేడు గ్రామానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సౌజన్యంతో 25 లక్షల



రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న గ్రామపంచాయతీ భవన పనులను ఏఈ డీఈ లతో కలిసి పరిశీలించారు. గ్రామపంచాయతీ భవనం కోసం ఎమ్మెల్యే నిధులే కాకుండా అప్పటికప్పుడు జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి తో మాట్లాడి అదనంగా జిల్లా పరిషత్ నిధి నుండి మరో 10,00,000/ రూపాయలను మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య జంగయ్య ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్ మంజుల చంద్రమౌళి గోపాల్ సర్పంచులు తులసి రామ్ నాయక్ యాదయ్య లోకేష్ భారతమ్మ నరసింహ గౌడ్ సులోచన సాయిలు భారతమ్మ విట్టలయ్య మాజీ సర్పంచ్ కస్నా నాయక్ మాజీ ఎంపిటిసి యాదయ్య రంగయ్య డైరెక్టర్ నరసింహ గౌడ్ లాయక్ అలీ ఉప సర్పంచ్లు గణేష్ సీతారాం వెంకటేష్ వార్డు సభ్యులు మహేష్ దీప్లా మల్లేష్ పవన్ మాన్య శ్రీను మధు రాఘవరెడ్డి శ్రీను రాజు కృష్ణ రమేష్ సాయి లింగం గోపాల్ మధు భీమ్లాల్ తదితరులు పాల్గొన్నారు

# ఎవరు లేని పేదవాడి ఆకలి తీర్చిన డాక్టర్ మడికొండ శీను

**పరకాల : వార్త మిర్రర్**

మల్లంపల్లి గ్రామంలో ఎవరు లేని పేదవాడి ఆకలికి తీర్చిన బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శీను, రోడ్డుపై ఆకలితో అలమటిస్తున్న అతడిని చూసి గమనించిన డాక్టర్ మడికొండ శీను భోజనం తెప్పించి స్వయంగా ఆయన చేతులతో తినిపించి అతడి ఆకలి తీర్చి మానవత్వం చాటాడు.



# ఖమ్మం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపు

**కాంతి జ్యోతి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 13**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ ఈనెల 21వ తేదీన ఖమ్మం లో ఆవిష్కరణ మరియు తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలనే ఆలోచనతో జరగబోయే భారీ బహిరంగ సభకు జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్నందున హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హుజూర్ నగర్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అలీ కోరారు. తెలంగాణ ఏర్పాటు అయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని , అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ప్రజలు భావించారని కానీ ప్రజలకు నిరాశే మిగిలిందనీ ప్రజలకు ఆయా గ్రామాల్లో చిరస్థాయిగా గుర్తుంపుగా ఏమైనా కనిపిస్తుందంటే అది తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమేనని వారు గుర్తు చేశారు.

హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి నియామకం విషయంలో ఎలాంటి అపోహలు నమ్మవద్దు

నూతన సంవత్సరంలో పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి నియామకం అన్ని మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శుల ఏకాభిప్రాయం తెలుసుకుని నియమిస్తామని పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారని ఇంచార్జి ఎంపిక పట్ల ఎలాంటి అపోహలు నమ్మవద్దన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నల్లమంద శీను వాసు బీసీ సెల్ కార్యదర్శి ఎలక వెంకటేశ్వర్లు గౌడ్ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మంజునాథ శ్రీను హుజూర్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు నేలపట్ల అంజయ్య గౌడ్ గరిడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి పోల గాని సురేష్ ఆవులపాటి శ్రీను అంజి తదితరులు పాల్గొన్నారు



# ప్రధానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించిన షేక్ సైదా వల్లపు దాసు కృష్ణ



**వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 13**

నల్గొండ పార్లమెంటు సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి- ఉత్తమ్ పద్మావతి ల నమ్మిన బంటు మాతంగి బుచ్చయ్య-రమ ల కుమార్తె మాతంగి ఝాన్సీ రాణి ప్రధానం కార్యక్రమం హుజూర్ నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సైదా గౌడ సంఘం అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.

# విద్యుత్ షాక్ తో నాలుగు గొర్రెల మృతి



**దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్**

ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో దేవరకొండ మండలం ఎల్లారెడ్డి భావి గ్రామానికి చెందిన మావిళ్ళ ముత్తయ్య అనే వ్యక్తికి సంబంధించిన నాలుగు గొర్రెలు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మరణించడం జరిగింది. దాదాపు వాటి విలువ 50,000 వరకు ఉంటుందని గొర్రెల మృతితో తీవ్ర నష్టం వాటిలిందని గొర్రెల మృతికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు గొర్రెల మృతికి నష్టపరిహారం చెల్లించి తమని ఆదుకోవాలని వారు వేడుకున్నారు..

# 32 వరోజు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం





**చౌటుప్పల్ వార్త మిర్రర్:**

శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో

నిత్యా అన్నదాన కార్యక్రమంలో భాగంగా

32 వరోజు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఉడుగు రమేష్ గౌడ్ జ్యోతి దంపతుల కుమారుడు మనోజ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించారు అదేవిధంగా ఈశ్వర రాజు వెంకటేశ్వర్లు ఉషారాణి దంపతుల కుమారుడు

సాకేత్ రాజ్ శబరిమల యాత్ర సందర్భంగా

అన్నదానం

కార్యక్రమం నిర్వహించారు వారికి అష్ట అయిశ్వర్యాలు అయిారు ఆరోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్పస్వామిని మనసారా కోరుకుంటున్నాము

ఈ కార్యక్రమంలో గురుస్వాములు తొర్పునూరి నర్సింహ్మా గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ కళ్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ జోర్కే నగేష్ దేశగొని రాజు మేకల అనిల్ చెవగొని గణేష్ గౌడ్ సిలివేరు రాజు చింతల జగన్ చెరకు రాకేష్ గౌడ్ మార్గం శేఖర్ మీసాల శ్రీకాంత్ బొల్లు ప్రవీణ్ మార్గం శివ ప్రసాద్ చింతకింది శ్రీను సన్నిదానం స్వాములు ఆలయం పూజారి సంతోష్ కుమార్ అన్నప్రసాదం స్వీకరిస్తున్న అయ్యప్పస్వామి మాలదారులు పాల్గొన్నారు

# ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలి

**వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 13**



కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావటానికి ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి హామీ ఇచ్చి 8 సంవత్సరాలు దాటినది రెండుసార్లు అధికారం అనుభవిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే మీ పార్టీ ఎంపీలతో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో మైనార్టీల 12 శాతం రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఢిల్లీలో మైనార్టీ ల రిజర్వేషన్లు అమలు జరిగే వరకు ఆందోళన చేపట్టాలని ముస్లిం మైనార్టీ నాయకుడు అజీజ్ పాషా మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఉస్మానియా మసీదు నందు నిర్వహించిన మైనార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ వెంటనే 12 శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులుమహమ్మద్ గౌస్ ఖాన్, ఎస్.కె రసూల్, ఎండి. సిరాజ్, షేక్. అహ్మద్, షేక్. రషీద్, మున్నా, రజాక్, అబ్దుల్ అజీజ్, రియాజ్ జానీ సత్తార్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్ నియామకం



**వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 13**

గరిడేపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా జనిగల శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య సోమవారం నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి మండల పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు భారతీయ జనతా పార్టీ గరిడేపల్లి మండలం ప్రధాన కార్యదర్శిగా నా నియామకానికి సహకరించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి కి, మండల అధ్యక్షులు నర్సింగు అంజయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అంబళ్ళ నరేష్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదే విధంగా ఈ కార్యక్రమంలో నర్సింగ్ నాగ సైదులు మండల సత్యం ఇంటి రవి పాల్గొన్నారు.

# సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని ఆపివేయాలని ఆర్డీఓ కి వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ






**దేవరకొండ డిసెంబర్ 13 వార్తా మిర్రర్ :::::**

రాష్ట్ర ఏబీవిపి కార్యవర్గ సభ్యుడు యలమల్ల గోపీచంద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ముందు భాగంలో నిర్మించాలనుకునే మార్కెట్ ను ఆపివేయాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవిపి కార్యవర్గ సభ్యుడు యలమల్ల గోపీచంద్ మాట్లాడుతూ గతంలో కూడా విద్యార్థులు చదువుకుంటున్న చోట ఇలాంటి సమీకృత మార్కెట్ ను నిర్మించాలని ఆలోచన మానుకోవాలని ఏబీవీపీ కార్యకర్తలు స్థానిక ముఖ్య నేతలకు విన్నవించారు. ఏబీవీపీ వారి మాటలు పెడచెవిన పెట్టి నిర్మాణం జరిగితే దేవరకొండ నియోజకవర్గం లో భారీ స్థాయిలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఆర్డీఓ కి సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే ఆపేయాలని ఆర్డీఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో

ఏస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ కొత్త అఖిల్, దేవరకొండ జాయింట్ సెక్రెటరీ రాకేష్, హేమ సుందర్,శ్రీకాంత్,సునీల్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు...

# చదువు కష్టపడుతూ కాదు ఇష్టంతో చదవాలి

## స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



**యాదాద్రి వార్త మిర్రర్**

రామంతపూర్ స్ఫూర్తి మహిళ కళాశాల విద్యార్థుల సమావేశంలో స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తమ లక్ష్యాలను చేరాలంటే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చెప్పిన విషయాలని దృష్టిలో పెట్టుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోదించాలని అన్నారు పేద మధ్యతరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రుల పడ్డ కష్టాలను దృష్టిలో ఉంచుకొని శ్రద్ధతో ఇష్టంతో చదివి నీ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కవిత పై అనుచిత వాక్యాలు చేస్తే సహించం

## యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలామెట్ల శ్రీహరి



**యాదాద్రి వార్త మిర్రర్ :**

కల్వకుంట్ల కవిత పై విష ప్రచారాలు చేస్తే సహించం అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగు అవుతున్న సమయంలో బతుకమ్మను వెలుగులోకి తీసుకువచ్చి సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడేలా బతుకమ్మ పండుగలను ఘనంగా నిర్వహించి బతుకమ్మ పండుగ ఖ్యాతిని పెంచిన కవితపై ఎంతటి వారైనా అనుచిత వ్యాక్యాలు చేస్తే సహించమని అన్నారు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలామెట్ల శ్రీహరి

# సత్తుపల్లి నియోజకవర్గ యూవజన కాంగ్రెస్ ఇంచార్జిగా కొర్ర రాంసింగ్ నాయక్

**దేవరకొండ డిసెంబర్ 13 వార్త మిర్రర్ :**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ యూవజన కాంగ్రెస్ యూత్ జోడో బూత్ జోడో ఇంఛార్జిగా యూవజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ ని నియమనించినట్లు రాష్ట్ర యూవజన కాంగ్రెస్ శివసేన రెడ్డి తెలిపారు. యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ నందు ప్రతి బూత్ కు 5 చొప్పున యువకులను ఈకార్యక్రమంలో భాగస్వామ్యం చేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. తనకు ఇచ్చిన అవకాశని సద్వినియోగం చేసుకుని విజయవంతం చేస్తానని తెలిపారు...



# చెట్టుకు ఉరివేసుకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**డిండి డిసెంబర్ 13 వార్త మిర్రర్**



డిండి మండల కేంద్రంలో స్థానిక దొంతినేని నరసింహారావు జూనియర్ కళాశాలలో చెట్టుకు ఉరివేసుకొని గుర్తు తెలియని వ్యక్తి మరణించడం జరిగిందని ఎస్సై ఎస్. సురేష్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని వ్యక్తి యొక్క మృతదేహం, జూనియర్ కళాశాలకు వెళ్లే దారిలో చెట్టుకు ఉరి వేసుకొని వేలాడుతూ ఉండటం జరిగిందని తెలిపారు. మృతుడి వయస్సు సుమారుగా 30 నుంచి 35 సంవత్సరాల వరకు ఉంటుందని తెలిపారు. శవ పరీక్ష నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించడం జరిగిందని , కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మేకల కాశన్న, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత భాగ్యవిధాత తెలంగాణ

సరిగ్గా నాలుగు సంవత్సరాల క్రితం, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండవసారి పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రం ఆవిర్భావం తరువాత, ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఎనిమిదిన్నర సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ అతి తక్కువ సమయంలో, ఎవరూ అనుకరించడానికి సాధ్యపడని తనదైన అరుదైన శైలిలో, రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ రకాలుగా లబ్ధిపొందే తరహాలో, అనేకానేక అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి, దిగ్విజయంగా అమలుపరచి, చెరగని ముద్ర వేసిన అపురూపమైన 'తెలంగాణ తరహా అభివృద్ధి%--%సంక్షేమ నమూనా'ను కేసీఆర్ దేశానికి సగర్వంగా పరిచయం చేశారు. 'తెలంగాణ ఆచరించిన దాన్నే యావత్ దేశం అనుసరిస్తున్నది' అన్న వర్తమాన నినాదానికి అనుగుణంగా, ఈ తెలంగాణ నమూనాను చాలా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయి. సమీప భవిష్యత్తులో, దేశ రాజకీయ యవనిక మీద శరవేగంగా, బలీయమైన శక్తిగా ఎదగనున్న కేసీఆర్ సారథ్యంలోని 'భారత్ రాష్ట్ర సమితి' (బీఆర్ ఎస్) దేశవ్యాప్తంగా ప్రజలంతా లబ్ధి పొందేలా, తెలంగాణ అభివృద్ధి నమూనానే తన జాతీయ ప్రణాళికగా చేసుకునే అవకాశమున్నది.కేసీఆర్ స్థాపించి నేతృత్వం వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి సారథ్యంలో, మహాత్మాగాంధీ అడుగుజాడల్లో, అహింసాయుత మార్గంలో, 14 సంవత్సరాల సుదీర్ఘ శాంతియుత పోరాట ఫలితంగా జూన్ 2, 2014 అవతరించింది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. అలా, ఏర్పాటైన రాష్ట్రానికి ప్రప్రధమ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్, అనేక సమస్యలను, ఇబ్బందులను, అడ్డంకులను, పొరుగు రాష్ట్రం నుంచి, అక్కడి ప్రోద్బలంతో కేంద్రం నుంచి, ఎదుర్కొన్న రాజకీయ, పాలనాపరమైన కుయుక్తులను సమర్థవంతంగా అధిగమించి, రాష్ట్రాన్ని విజయపథంలో పయనించడానికి మార్గం సుగమం చేశారు. కేసీఆర్ దార్శనిక, ముందు చూపు నాయకత్వంలో, తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి కీలక ఎజెండాగా రాష్ట్రం అభివృద్ధి మార్గాన పురోగమించింది.ప్రజల అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా, ఒక పథకం తరువాత మరో పథకాన్ని, ఒక కార్యక్రమం తరువాత మరో కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా వాటిని నిర్వచించి, రూపకల్పన చేసి, అభివృద్ధిపరచి, మంచి చెడులను బేరీజు వేసి, సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను కార్యోన్ముఖులను చేసుకుంటూ వస్తున్నారు. అలాగే ప్రతి పథకాన్ని, కార్యక్రమాన్ని క్రమానుగతంగా వాటికి సంబంధించిన అధికారులతో, అనధికారులతో సుదీర్ఘంగా సమీక్షించి విశ్లేషించేవారు కేసీఆర్. ఈ క్రమంలో ఒక్కోసారి, ఒక్కోరకమైన నైపుణ్యం గల అనుభవశాలిలాగా నిరూపించుకున్నారు.ఉదాహరణలు చెప్పాలంటే ఒకటికాదు అనేకం: నీటిపారుదల ప్రాజెక్టులను రీఇంజనీరింగ్ లేదా రీడిజైన్ చేసేటప్పుడు, వృత్తిపరంగా, అనుభవజ్ఞుడైన ఇంజనీరుగా కనిపించేవారు. సచివాలయం కాని, పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రం కాని, సమీకృత కలెక్టర్ కార్యాలయాలు కాని అలాంటి మరేదైనా నిర్మాణం విషయంలో కాని, సలహా ఇచ్చేటప్పుడు, ఒక ఆర్కిటెక్టు లాగా అనిపించేవారు. యాదాద్రి లాంటి దేవాలయాల పునర్నిర్మాణం సమీక్షించే సమయంలో ఒక వాస్తు, ఆగమ శాస్త్ర పండితుడిలాగా దర్శనమిచ్చేవారు. ప్రజారోగ్యం మెరుగుదల గురించి విశ్లేషించేటప్పుడు ఒక వృత్తిపరమైన నైపుణ్యంకల వైద్యుడిని గుర్తుకు తెచ్చేవారు. బడ్జెట్ గురించి చర్చించే సమయంలో ఒక ఆ నిపుణుడు ఆయనలో దర్శనం ఇచ్చేవాడు.గణతంత్ర దినోత్సవానికైనా, స్వాతంత్ర్య దినోత్సవానికైనా, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికైనా, శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టడానికైనా,



తయారుచేయాల్సిన ఉపన్యాసం సందర్భంలో అద్భుతమైన వచన రచయిత ఆయనలో కనిపించేవాడు. న్యాయ సలహా ఇచ్చేటప్పుడు లీగల్ ఎక్స్ పర్ట్ దర్శనమిచ్చేవాడు. ప్రపంచ తెలుగు మహాసభల్లాంటి కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు ఒక అద్వితీయమైన సాహితీవేత్త కనిపించేవాడు. శాసనసభ సభ్యులకు, సర్పంచులకు, శిక్షణా తరగతులు నిర్వహించినప్పుడు కేసీఆర్ ఉపన్యసిస్తుంటే అనుభవజ్ఞుడైన అధ్యాపకుడు లేదా శిక్షకుడు అనిపించేవారు. వ్యవసాయ సమస్యల మీద సమీక్షించే సమయంలో అధ్యయనం చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలాగా కనిపించేవారు. ఇలా ఎన్నో రకాలుగా తన అనుభవాన్ని పంచుకుంటూ, తనదైన శైలిలో కార్యక్రమాల రూపకల్పన చేసి, అవి అమలు కావడానికి కేసీఆర్ చర్యలు తీసుకున్నారు.ఇవన్నీ ఒక ఎత్తైతే, పరిపాలన, సంస్థలకు సంబంధించి 1937 నాటి రోజుల్లో, అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్ ఆదేశాల మేరకు ఏర్పాటైన పాలనా సంస్కరణల కమిటీ సభ్యులైన ప్రఖ్యాత పాలనారంగ నిపుణులు, లూథర్ గుల్లిక్, లిండాల్ ఉర్విక్ లు రూపకల్పన చేసిన 'పోస్డ్ కార్బ్' (%ూూాణజూ=దీ%) విధులైన ప్లానింగ్, ఆర్గనైజింగ్, స్టాఫింగ్, డైరెక్టింగ్, కోఆర్డినేటింగ్, రిపోర్టింగ్, బడ్జెటింగ్ అనే అంశాలను, తూచా తప్పకుండా నిర్వహించడంలో, నిర్వర్తించడంలో ఒక కనీవినీ ఎరుగనటువంటి 'పబ్లిక్ అడ్మనిస్ట్రేషన్ నిపుణుడు' కేసీఆర్ అంటే అతిశయోక్తి కాదేమో! తరచూ ఏమాత్రం అలసట లేకుండా, పది%--%పన్నెండు గంటలకు పైగా కేసీఆర్ అధ్యక్షతన జరిగే శాఖాపరమైన సమీక్షా సమావేశాలలో, సిఎం కేసీఆర్ చెప్పే ప్రతి మాటలో ఒక సందేశం ఇమిడి వుంటుంది. సమావేశం ముగింపుకు అరగంట, గంట ముందర ఆద్యంతం తాను చెప్పినదంతా, క్లుప్తంగా, సంక్షిప్తంగా, విషయాన్ని యథాతథంగా కేసీఆర్ చెప్పే పద్ధతి ఒక అష్టావధానిని, ఒక శతావధానిని, ఒక సహస్రావధానిని మరిపిస్తాయి. కేసీఆర్ జ్ఞాపక శక్తి, ధారణా శక్తి అమోఘమనడానికి సిఎం నిర్వహించే సమీక్షా సమావేశాలు ప్రత్యక్ష నిదర్శనాలు.దళితబంధుబీ వ్యవసాయాభివృద్ధిబీ రైతుబంధుబీ రైతు భీమాబీ వ్యవసాయ రుణమాఫీబీ రైతు వేదికల నిర్మాణంబీ పాలనా సంస్కరణలైన జిల్లాల, రెవెన్యూ డివిజన్ల, మండలాల, పంచాయితీల పెంపుబీ నూతన పంచాయతీ రాజ్, మునిసిపల్, రెవెన్యూ చట్టాల రూపకల్పనబీ కాళేశ్వరం లాంటి నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంబీ వ్యవసాయంతో సహా అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్ నిరంతర సరఫరాబీ పారిశ్రామికాభివృద్ధిబీ గణనీయంగా ఐటీ కంపెనీల పెంపుబీ వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి ప్రణాళిక ద్వారా హైదరాబాద్ నగరం రూపురేఖలలో గొప్ప మార్పుబీ యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణం%--%లక్షలాది యాత్రికులకు దర్శనంబీ చేనేత కార్మికులకు చేయూతబీ కేసీఆర్ కిట్స్, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ కేంద్రాల ఏర్పాటు, కంటి వెలుగు లాంటి కార్యక్రమాలు, జిల్లాకొక వైద్య కళాశాల ద్వారా అత్యుత్తమ ప్రమాణాల వైద్య ఆరోగ్య సేవలుబీ పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా మౌలిక సదుపాయాల ఏర్పాటుబీ ఆసరా పెన్షన్లుబీ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకులాలు, రెండు పడక గదుల ఇళ్లు, గొర్రెల పంపిణీ, బతుకమ్మ చీరెల పంపిణీబీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల, మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలుబీ భూ రికార్డుల నవీకరణ, సుపరిపాలనకు సూచికైన ధరణి పోర్టల్....ఇలా ఎన్నో, ఎన్నెన్నో, మరెన్నో పథకాల, కార్యక్రమాల ద్వారా లాభపడని ఇల్లంటూ ఒక్కటంటే ఒక్కటి కూడా రాష్ట్రంలో లేదంటే అతిశయోక్తి కాదేమో.పరిపాలన అంటే, సమగ్రమైన, నిర్విరామ, డైనమిక్ అవగాహన. జవాబుదారీతనం, పారదర్శిక, విజ్ఞానదాయక విధాన రూపకల్పనబీ విశాలమైన, ప్రతిస్పందించే, సమర్థ పాలనబీ ప్రాథమిక, మానవ హక్కులను, విలువలను గౌరవించడంబీ అన్ని స్థాయిలలో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడంబీ సమర్థ, సంస్థాగత, నిర్మాణాత్మక ప్రణాళిక రచన లాంటివి సుపరిపాలనకు ప్రామాణికం. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ నాయకత్వంలో ప్రస్తుతం గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా అనుభవంలో వున్నదే సుపరిపాలన, లేదా, వైవిధ్యభరితమైన పరిపాలన. అందులో భాగంగానే దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక ప్రణాళికలను రూపొందించి పటిష్ఠంగా అమలు చేయడం జరుగుతున్నది. కేసీఆర్ రాజనీతిజ్ఞత, దూరదృష్టి, నాయకత్వ పటిమ, నిబద్ధత, ఏకాభిప్రాయం ద్వారా, సంప్రదింపుల ద్వారా, నాణ్యమైన సమీక్షల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే విధానం ద్వారా. రాష్ట్రం ఆశ్చర్యకరమైన అభివృద్ధి, పురోగతి సాధించడానికి బాటలు వేసింది. సరిగ్గా ఇలాంటి నాయకత్వమే ఇప్పుడు దేశానికి కూడా అవసరం.ఈ నేపథ్యంలో, వర్తమాన పరిస్థితులలో, దేశంలో రాజకీయపరంగా, అభివృద్ధిపరంగా గుణాత్మక మార్పు అవసరాన్ని గురించి కేసీఆర్ పదేపదే నొక్కి వక్కాణిస్తున్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే ప్రగతిశీల ఎజెండా కావాలని, దేశానికి నూతన గమ్యాన్ని నిర్వచించాలని, ప్రజల జీవితాల్లో మౌలికమైన పరివర్తన తేవాలని కేసీఆర్ అనేక సందర్భాలలో చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన విధంగానే, ఆ మార్గంలోనే, భారత దేశాన్ని కూడా పునర్నిర్వచించుకోవాల్సిన, పునర్నిర్మాణం చేయాల్సిన, పునరుజ్జీవింప చేసుకోవాల్సిన అత్యంత ఆవశ్యకతను ఆయన ఉద్ఘాటిస్తున్నారు. ఇప్పుడు దేశం ప్రమాదకర పరిస్థితిలో ఉందని, విద్వేష రాజకీయాలలో చిక్కి విలవిలలాడుతున్నదని, ఈ విద్వేషపూరిత వాతావరణం దేశాన్ని వంద సంవత్సరాలు వెనుకకు తీసుకపోవడం ఖాయమని, దేశం కోలుకోవడానికి మరో వంద సంవత్సరాలు పట్టినా ఆశ్చర్యం లేదని, తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తుంటారు కేసీఆర్.భారతదేశాన్ని మతతత్వ అతివాద, మితవాద, ప్రమాదకర విద్వేషశక్తుల నుంచి కాపాడడానికి కేసీఆర్ 'బిజెపి ముక్త్ భారత్' కోసం తిరుగులేని పిలుపునిస్తూ, లౌకికవాద, ప్రజాస్వామ్య సంప్రదాయంతో వెలిగిపోయిన ఒకప్పటి అద్భుతమైన భారతీయ గతాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఆ దిశగా బీఆర్ఎస్ పార్టీని లాంఛనంగా ప్రారంభించిన కేసీఆర్, 'అబ్ కీ బార్, కిసాన్ సర్కార్' అనే నినాదాన్ని దేశప్రజల ముందు ఉంచుతూ, ఎర్రకోట మీద గులాబీ జండా ఎగురవేస్తామన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని, ధీమాను వ్యక్తపరిచారు. సమస్త రాష్ట్ర ప్రజానీకానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలను పంచుతున్న తెలంగాణ నమూనా దేశమంతా అమలు కావాలని పిలుపునిచ్చారు.

**వనం జ్వాలా నరసింహారావు**

## షర్మిల పాదయాత్రకు గ్రీన్‌సిగ్నల్...



### కానీ కండిషన్ ఏంటంటే..?

**హైదరాబాద్:** వైఎస్ షర్మిల ) పాదయాత్రకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాదయాత్ర సమయంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పై షర్మిల అభ్యంతరకర వ్యాఖ్యలు చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాజకీయ విమర్శలే తప్ప వ్యక్తిగతంగా విమర్శించవద్దని హైకోర్టు సూచించింది. అలాగే గతంలో ఇచ్చిన ఉత్తర్వులు అమలవుతాయని ధర్మాసనం పేర్కొంది. షర్మిల పాదయాత్రకు అనుమతివ్వాలని వరంగల్ సీపీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పాదయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంపై నిరసనగా షర్మిల ఆమరణ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే

## ఏపీ రాజధానిపై రాజ్యసభలో ఆసక్తికర వ్యాఖ్యలు



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ కు ఒక్కటే రాజధాని అని కేంద్రప్రభుత్వం పేర్కొంది. రాజ్యసభ సాక్షిగా కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం వెల్లడించింది. రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు ఇచ్చామని కేంద్రం వెల్లడించింది. ఏపీ కి నూతన రాజధాని నిర్మాణానికి నిధులు ఇచ్చామనే తప్ప.. రాజధానులకు కాదని కేంద్రమంత్రి పంకజ్‌చౌదరి చెప్పలేదు. ఏపీ విభజన చట్టం హామీల అమలు, అందిస్తున్న సాయంపై ఎంపీ కనకమేడల ప్రశ్నకు కేంద్రమంత్రి పంకజ్‌చౌదరి లిఖితపూర్వక జవాబు ఇచ్చారు. విభజన చట్టంలోని నిబంధనలు, నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారమే ఏపీకి ఆర్థికసాయం అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## ఒకే అడ్రస్‌పై అంతమంది ఓటర్లా?



: తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కావలిలో అధికార పార్టీ అనర్హులను ఓటర్లుగా చేర్పించిందని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు ఆరోపించారు. కావాలిలో ఒకే అడ్రస్‌తో దాదాపు 170 ఓటర్లను నమోదు చేయడంపై ఈసీకి ఫిర్యాదు చేశామని తెలిపారు. డిగ్రీ పూర్తయి 3 సంవత్సరాలు పూర్తయిన వారు మాత్రమే అర్హులని అశోక్ బాబు పేర్కొన్నారు. ఈసీ స్పందించకపోతే న్యాయపోరాటానికి సైతం వెనుకడబోమని స్పష్టం చేశారు.

## నా యొక్క రాజకీయ ఎదుగుదలలో కొండా మురళి కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదు మాజీ డిసిసిబి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి

వరంగల్ ఉమ్మడి
బ్యూరో డిసెంబర్ 13 న్యూస్



గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ మరియు జిల్లా అధ్యక్షులను నియమించడం జరిగింది.
ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు కొండా.సురేఖ తనకు ఇచ్చినటువంటి పదవి నచ్చక వ్యక్తిగతంగా వారిని అవమానపరిచారని ఆ పదవికి రాజీనామా చేసి టి పీసీసీఅధ్యక్షుల వారిని కలవడం జరిగింది.కానీ ఈరోజు అనగా మాజీ మంత్రి వర్యులు కొండా.సురేఖ మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి జిల్లా అధ్యక్షులు పదవి రాలేదని సురేఖ రాజీనామా చేసారని వారు చెప్పారో లేదో తెలియదు కానీ పత్రికలో రావడం జరిగింది.
ఎందుకనగా నేను నా కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కుటుంబం.
నా యొక్క రాజకీయ ఎదుగుదలలో కొండా కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదు.
నాకు గతంలో వచ్చిన డీసీసీబీ చైర్మన్ పదవి గానీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినప్పుడు పాలకుర్తి లో 70 వేల ఓట్లు వచ్చిన,నేను కాంగ్రెస్ పార్టీకి చేసిన కృషికి, కష్టానికి వచ్చిన పదవులే. కానీ డబ్బులు ఇచ్చి గానీ పైరోవా చేయించుకొని పదవులు తెచ్చుకోవాల్సిన అవసరం నాకు లేదు.
గతంలో నాకు కొండా మురళి వ్యక్తిగతంగా మిత్రుత్వం ఉంది కానీ వారు పార్టీలు మారినప్పుడు పార్టీలు మారలేదు, నేను కాంగ్రెస్ పార్టీ విడిచి వెళ్లకుండా నిత్యం ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కొట్లాడటం జరుగుతుంది వారి సహాయంతో డీసీసీబీ చైర్మన్ కాలేదు,పదవులు రాలేదుకావున కొండా కుటుంబానికి నాకు రాజకీయంగా ఎటువంటి సంబంధం లేదు.కావున దయచేసి పత్రిక మిత్రులు, ప్రజలు అర్థం చేసుకోవాలని కోరుచున్నాను

## బీఆర్ఎస్ వ్యక్తి పేరా?.. దేశం పేరా?




బీఆర్ఎస్ అనేది వ్యక్తి పేరా లేక దేశం పేరా స్పష్టం చేయాలని బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ )అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలో ఢిల్లీకి సూటుకేసులు వెళితే.. కేసీఆర్ హాయంలో కంటైనర్‌లు వెళు ‌_న్నాయని యెద్దేవా చేశారు. అవసరం తీరిపోయింది కాబట్టే.. కేసీఆర్ తెలంగాణ తల్లిని పక్కన పెట్టారన్నారు. తెలంగాణ తల్లి ఉన్నట్టా? లేనట్టా? అని నిలదీశారు. అసలు తెలంగాణ మోడల్ అంటే ఏంటో.. కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం అసలు ప్రాజెక్ట్ కాదు మూడు చెక్ డ్యాంలు మాత్రమే అని వ్యాఖ్యలు చేశారు. కేసిఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేసింది చాలాదా? దేశ ప్రజలను చేయడానికి బయల్దేరారని ఆయన యెద్దేవా చేశారు.కేసీఆర్ బాధ భరించలేకనే ఎమ్మెల్యేలు.. డబ్బులిచ్చి మరీ సభ్యత్వాలు చేయించారన్నారు. "కేసీఆర్ ది అప్ కి భార్ కిసాన్ సర్కార్ కాదు... ఆప్‌కి బార్ బ్రస్టాచార్ సర్కార్" అంటూ అంటూ వ్యాఖ్యలు చేశారు. మద్యం బిజినెస్ పొలిటికల్ వింగ్ అవ్వనుందా అని నిలదీశారు. కేసీఆర్ కేబినెట్‌లో కేవలం ముగ్గురు మాత్రమే బడుగు బలహీనర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారని.. ఆ ముగ్గురు మంత్రులకు సబ్జెక్ట్ తక్కువ....స్లొగన్స్ ఎక్కువ అని అన్నారు. ఇకనైనా టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రాజకీయ వెట్టి చాకిరీ మానేయాలని హితవుపలికారు. కేసీఆర్ పూజలు, యాగాలు చిత్తలేని శివపూజ లాంటివి అంటూ బూర నర్సయ్యగౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## టీఆర్ఎస్‌తో పొత్తు అందుకే..



దేశంలో బీజేపీ ఓటమి జర్నీ మొదలైందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావ పేర్కొన్నారు. సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో ఉన్న పరిశ్రమలను బీజేపీ అమ్మకాలకు పెట్టిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీజేప ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. తెలంగాణలో బీజేపీని నిలువరించడానికే టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 119 నియోజకవర్గ పరిధిలో సీపీఐ పార్టీని బలోపేతం చేయడానికి టీఆర్ఎస్ పొత్తు ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 సీట్లకు 10 సీట్లు గెలుపొందేందుకు సీపీఐ కృషి చేస్తుందని వెల్లడించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యేలు కాకుండా కలెక్టర్లు ఎంపిక చేసేలా బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వాన్ని సాంబశివరావు కోరారు.

## వేమూరి రాధాకృష్ణ మొండిగా కొట్లాడారు..

: టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మీడియాను అణగదొక్క లేదా? అంటూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ) ఎమ్మెల్సీ కవిత ను ప్రశ్నించారు. మంగళవారం జగిత్యాలలో ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న ఆయన మాట్లాడుతూ ఏబీఎన్ ను తెలంగాణలో మూసేసినప్పుడు కవిత ఎక్కడున్నారని ప్రశ్నించారు. వేమూరి రాధాకృష్ణ మొండిగా కొట్లాడారని, ఆయనకు ప్రజల్లో మంచి అభిమానం ఉందన్నారు. రాధాకృష్ణ ఎక్కడా కాంప్రమైజ్ కాలేదన్నారు. ఏబీఎన్ తప్పు చేయలేదు కాబట్టే మళ్లీ ఇచ్చారన్నారు.సీఎం కేసీఆర్ )ను పొగుడుతూ మీడియా రాయాలా? పాతాళానికి మీడియాను తొక్కుతాని ముఖ్యమంత్రి అనలేదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. మీడియా సమావేశాల్లో విలేకరులను ముఖ్యమంత్రి గౌరవిస్తారా? అన్నారు. తెలంగాణలో మహిళల పట్ల జరిగిన దాడులప్పుడు కవిత ఎందుకు స్పందించలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ కోట్లు పెట్టినా మీడియా సపోర్టు చేయదన్నారు. బీఆర్ఎస్ లేదు ఏమీ లేదు.. అది గాలి పార్టీ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.